

## మైనర్ మినరల్స్ నిబంధనల్లో జోక్యం చేసుకోలేం

**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో మైనర్ మినరల్స్ లీజు కేటాయింపునకు ఆక్షన్ విధానంతో పాటు వార్షిక డెడ్ రెంట్ చెల్లింపు, సెక్యూరిటీ డిపాజిట్ నిబంధనలకు సవరణ చేస్తూ 2022లో గనులశాఖ తీసుకొచ్చిన జీవో 13, 14లను సవాల్ చేసిన వ్యాజ్యాలను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. సెక్యూరిటీ డిపాజిట్‌గా ఎంత సొమ్ము జమ చేయాలన్నది కోర్టు నిర్ణయించడం సరికాదని పేర్కొంది. అది పూర్తిగా విధానపరమైన నిర్ణయమని తెలిపింది. వార్షిక డెడ్ రెంట్‌కు మూడింతలు నగదు రూపంలో సెక్యూరిటీ డిపాజిట్ చేయాలన్న నిబంధన ఏకపక్షమైనదిగా ప్రకటించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. సవరించిన మైనర్ మినరల్స్ నిబంధనలను అధికారులు దుర్వినియోగం చేస్తున్నారనే కారణంతో చట్టబద్ధత కలిగిన ఆ నిబంధనలు రద్దు చేయలేమంది. ఈ విషయంలో పిటిషనర్లు నిర్దిష్ట ఉదాహరణలు కోర్టు ముందు ఉంచలేదని పేర్కొంది. పలు మైనింగ్ సంస్థలు, లీజుదారులు వేసిన వ్యాజ్యాలను కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్. రఘునందనరావుతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. లీజు కేటాయింపునకు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానాన్ని అనుసరించకుండా ఆక్షన్ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ మైనర్ మినరల్స్ ఇండస్ట్రీ, పలువురు మైనింగ్ లీజుదారులు తమ పిటిషన్లలో తప్పుపట్టారు. మూడేళ్ల డెడ్‌రెంట్‌కు సమానమైన సొమ్మును సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలన్న నిబంధనను చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం

### పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకుడు గోనుమాను నరసన్న





**పెద్దకడబూరు ఏప్రిల్ 1 (నవభూమి) :**పెద్దకడబూరు మండలంలోనూ అలాగే మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాలలో సామాజిక పింఛన్ల పంపిణీ పండుగలా కొనసాగుతుంది. నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి నరవ రామ కాంత్ రెడ్డి ఆదేశాల మేరకుమంగళవారం మండల పరిధిలోని కంబదహాళ్ టీడీపీ నేతలు మునెప్ప, నరసింహారెడ్డి,రాగిమాన్ దొడ్డిలో వెంకటరెడ్డి,చిన్నకడబూరులో గోనుమాను నరసన్న,చిన్నతుంబళంలో వీరేశ్ గౌడు,కల్లుకుంటలో దాసప్ప రెడ్డి,తాయన్న అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు.దేశంలో ఒక్క ఏపీలో మాత్రమే ప్రతి నెల ఒకటో తారీఖునే సీఎం చంద్రబాబు అందజేస్తున్నారన్నారు. అనంతరం అర్హులైనటువంటి పింఛన్దారులు కుటుంబ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచిన ప్రభుత్వం

### ఇది పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరి ఆనందం కనిపిస్తోంది.. అర్బన్ టిడిపి నాయకులు

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలకు పింఛన్ల పంపిణీల పాల్గొన్న నాయకులు



**అనంతపురం ఏప్రిల్ 01 నవ భూమి :**ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పింఛన్లు పెంచిన ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న నాయకులంతా మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో తొలిరోజు రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగింది. నేరుగా ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో తాము పింఛన్ల పంపిణీ పాల్గొన్నట్లు తెలిపారు. ఒకటవ తేదీ నేరుగా ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తుండటంపై ప్రతి ఒక్కరిలో సంతోషం కనిపిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

## నేడు కొవ్వలిలో వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం




**దెందులూరు ఏప్రిల్ 1 నవభూమి :**కొవ్వలి గ్రామంలో శ్రీ గోవాడ అంకమ్మ తల్లి సంబరం వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగుతున్నాయి రెండో తారీకు మంగళవారం కొవ్వలి గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ అంకమ్మ తల్లి జాతర కమిటీ చైర్మన్ గోవాడ నాగరాజు తెలిపారు., గత 150 సంవత్సరాలుగా గ్రామంలో రజక జన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో, కుల మతాలకు అతీతంగా అమ్మవారి సంబరాన్ని ప్రతి ఉగాది పండుగ పర్వదినం నాడు, గ్రామమంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని శ్రీ అంకమ్మ తల్లిని ఉదయాన్నే చెరువు దగ్గరకు ఊరేగింపుగా తీసుకెళ్లి అభిషేకం చేయించి, రకరకాల వాయిద్యాలతో రకరకాల డప్పు, సన్నాయి మేళాలతో, తీన్మార్ డప్పులతో,అమ్మవారిని స్థానం చేయించి, గ్రామ పురవీధుల్లో బ్యాండ్ మేళాలతో సన్నాయి వాయిద్యలతో, అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపుగా ఊరేగిస్తూ గ్రామం అంతా కూడా పాడిపంటలతో వారి కుటుంబాలతో గ్రామమంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం కూడా చేయడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా ఎంతో రంగా రంగా వైభవంగా కార్యక్రమాన్ని జరిపించారం,శ్రీ అంకమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమంలో రజక జన సంఘం అధ్యక్షులు గోవాడ నాగరాజు, గౌరవాధ్యక్షులు గుళ్లపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ గోవాడ శ్రీనివాసరావు, క్యాషియర్ గుళ్ళపూడి రమేష్, శ్రీను,జాయింట్ సెక్రెటరీ గోవాడ దుర్గారావు, కమిటీ పెద్దలు,గుళ్లపూడి శ్రీను,కల్లూరు సాయి, శీలం అప్పారావు, పెద్దలు, సభ్యులు, పాల్గొన్నారు.

# ఆక్రమిస్తే బోర్డు పెడతారా

- అదికారంలో ఉన్నది ఎవరో తెలియదా
- కొండ , పోరంబోకు, గెడ్డ వాగు ఆక్రమణ
- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- గర్సింగి పంచాయతీలో భూ అక్రమణ









**మాడుగుల ఏప్రిల్ 1 నవభూమి:**దేవరాపల్లి మండలంలోని గర్సింగి పంచాయితీ తాటిపూడి సమీపంలో భూ అక్రమణ జరిగినట్లు రెవెన్యూ అదికారులు గుర్తించి బోర్డులు పెట్టారు.అక్రమిస్తె మాకే బోర్డులు పెడతారా అదికారంలో ఉన్నది ఎవరో మీకు తెలియదా.ఈ మండలానికి అందుకే తెచ్చుకున్నామా అంటూ ఆక్రమణ దారుడు రెవెన్యూ అదికారులను బెదిరింపులకు పూనుకుంటు బోర్డులు పీకి పారెసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.మంగళవారం భూ అక్రమణ జరిగిన ప్రాంతాన్ని పరిశీంచిన అనంతరం వారు మాట్లాడుతూ గర్సింగి రెవెన్యూ పరిధి సర్వే నెంబర్లు (ఎల్ పి ఎం) 49 లో 11 సెంట్లు భూమి,78 లో 16 సెంట్లు 70, 69, 45 , భూమి, గెడ్డ వాగు ఆక్రమణకు గురైనట్లు అధికారులు రెవిన్యూ గణాంకాల్లో వెల్లడించారని తెలిపారు. అలాగే ఆ జిరాయితీ భూమికి అనుకొని ఉన్న మిగిలిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ల లో ఉన్న ప్రభుత్వ బంజరు,గెడ్డ, వాగు,పోరంబోకు, కొండ పోరంబోకు భూముల్లో ఇష్టానుసారంగా రాళ్లను, బండలను నిబంధనలకు విరుద్ధంగా పెలుడు పదార్థాలతో పేల్చేసి, ఆ భూ స్వరూ పాన్ని పూర్తిగా మార్చివేసారని తెలిపారు. ప్లాట్లుగా పోల్స్ నిర్మించి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్న తీరు ఈ ప్రాంతం లోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని తెలిపారు.రెవెన్యూ అదికారు లను సైతం బెదిరింపులకు పూనుకోవడం దుర్మార్గమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారె స్వయాన ప్రభుత్వ భూములు రక్షణ కోరకు రెండు రోజులు క్రితం ప్రకటన చేసి ప్రభుత్వ భూములు ఎవరు అక్రమించిన చర్యలు తీసుకోవాలని అదేశాలు జారి చేసారని తెలిపారు.కొనుగోలు చేసింది గోరంత అయితే, ఆక్రమించేసిందే కొండంతని తెలిపారు.మరో ప్రక్క రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మక్కయ్యి బోర్డులు పెట్టెసి చేతులు దులుపుకున్నారని తెలిపారు.గెడ్డ వాగులను ఆక్రమించేసి పల్లె గిరిజన వాతావరణం లో కొండలు, గెడ్డలు, వాగులు నుంచి పారే వర్షపు నీరుతో అందంగా కనబడే ప్రకృతి నాశనం చేసెసారని అందోళన వ్యక్తం చేశారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు దెబ్బకు గెడ్డలు పూర్తిగా అంతరించి పోతున్నాయని తెలిపారు.పూర్వ కాలం నుంచి గెడ్డలు,కొండ వాగులు వాటిని అలాగే విడిచి పెట్టడం వలన క్రింది ప్రాంతంలో పంట పోలాలకు చేరువులకు సాగు నీరు అందుతుందని తెలిపారు.వాతా వరణ విపత్కర సమయాలలో ప్రజలకు మేలు చేసె గెడ్డలు ప్రక్రుతిని కూడా ఆక్రమించుకుంటూ పోతే భవిష్యత్తులో పెను ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ ప్రళయంలో మన పల్లెలు చిక్కుకోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు.అలాగే జిరాయితీ భూమికి ఆనుకొని ఉన్న మిగిలిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ బంజరు, గెడ్డ, వాగు, పోరంబోకు, కొండ భూముల్లో ఇష్టానుసారంగా రాళ్లను పేలుడు పదార్థాలతో పేల్చేసి, దర్జాగా కబ్జా చేసేసి, ఆ భూ స్వరూ పాన్ని పూర్తిగా మార్చివేసి, ప్లాట్లుగా నిర్మాణం చేపట్టుకొని పోల్స్ నిర్మించి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కనీసం అటుగా కన్నెంతి అయిన చూడని రెవెన్యూ, మైనింగ్, పోలీస్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అగ్రహం వ్యక్తం చేశారు.జిరాయితీ భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేస్తు పక్కనే వున్న ప్రభుత్వ భూములను ఆక్రమించి లే అవుట్లో కలిపేసుకుంటున్నారని తెలిపారు. వీరికి స్థానిక అదికార పార్టీ నాయకులు సహకరిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ గెడ్డ వాగు ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ సిబ్బంది చెబుతున్నప్పటికీ వాస్తవంగా ఇక్కడ చాలా మేరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసెసారని తెలిపారు.ఈ ప్రాంతం లోని ముందస్తు ప్రణాళిక ప్రకారమే ప్రభుత్వ భూములను ఆనుకుని జిరాయితీ భూములను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.అనంతరం ప్రభుత్వ భూములను ఆక్రమించేస్తున్నారని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి ప్రభుత్వ భూములు అక్రమించేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోని కాపాడాలని వెంకన్న డిమాండ్ చేసారు.

### వాగు ఆక్రమణలో ఉన్న ముళ్ల కంచను

# తొలగించిన రెవెన్యూ అధికారులు





**కాశినాయన ఏప్రిల్ 01 ( నవభూమి ) :**మండలంలోని గొంటువారిపల్లె గ్రామంలో సర్వే నెంబర్ : 171-1 , 174 - 1లో సుమారు 12 ఎకరాల ప్రభుత్వ వంక పొరబోకు భూమిని కొంత మంది అక్రమదారులు ఆక్రమించి చుట్టూ ముళ్ల కంచ వేసుకొని అటు పక్కన ఉన్న పట్టాదారుల రైతులను వెళ్ళనీకుండా రోడ్డును సైతం ఆక్రమించుకోవడంతో కొంత మంది రైతులు పలు మార్లు విలేకరుల దృష్టికి తీసుకొని వెళ్ళటంతో పలుసార్లు పత్రికల్లో వార్తలు ప్రచురించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్ ప్రభుత్వ వంక భూమి ఆక్రమును తొలగించి , పట్టాదారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చూసి సమస్యను పరిష్కరించాలని మండల తహసీల్దార్ వెంకట సుబ్బయ్యకు ఆదేశాలు రావడంతో వెంటనే వాగు ఆక్రమనను పరిశీలించి చుట్టూ ఎర్ర జెండాలతో హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులను బాతి వాగును స్వాధీనం చేసుకున్నారు. అయితే సోమవారం కొందరు దుండగులు హెచ్చరిక బోర్డును తొలగించారు.ఈ విషయం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ దృష్టికి వెళ్లడంతో వాగు ఆక్రమణ లో ఉన్న ముళ్ల కంచను వెంటనే తొలగించాలని హెచ్చరిక బోర్డును తొలగించిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . మండల తహసీల్దారు వెంకటసుబ్బయ్య వెంటనే స్పందించి , హెచ్చరిక బోర్డులను తొలగించిన ప్రదేశాలను పరిశీలించారు . అనంతరం తహసీల్దార్ అధ్యర్యములో మంగళవారం రెవెన్యూ సిబ్బంది ముళ్ల కంచను తొలగించారు. కంచను తొలగించడంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అధికారులు ఆక్రమణలో వున్న చుట్టూ వున్న ముళ్ల కంచను కూడా తొలగించి చుట్టూ ఫిన్సింగ్ గుంత తీసి మరల ఆక్రమణకు గురి కాకుండా వాగును కాపాడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యకమములో విఆర్వో నాయబ్ రసూల్, సర్వేయర్ నవదీప్ , వీఆర్ఏ మహేష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

### వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు

# రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, ఏప్రిల్ 01 నవభూమి :**వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూ కేటాయింపు రీసర్వే పనుల మీద సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే లో భాగంగా 31 పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రౌండ్ వ్యాలిడేషన్ జరుగుతోందని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. అలాగే రీసర్వేలో ఏమైనా భూస్వాములకు అభ్యంతరములు ఉంటే వాటిని అర్జీ రూపంలో తీసుకొని, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే ఉప తహసీల్దార్లు అప్పీళ్ళను స్వీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. రెండవ దశలో గుర్తించిన ప్రతి మండలానికి రెండు గ్రామాలలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు మరియు ప్రభుత్వ భూముల సరిహద్దులను సర్వే చేసి పూర్తి చేయాలన్నారు. రీసర్వే బృందాలు నిర్ణీత సమయంలో క్షేత్రస్థాయిలో రీసర్వే పనులకు హాజరుకావాలని, అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్వే మరియు భూమి రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్ కి సూచించారు.ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ల పనితీరుపైన పరిశీలించడం జరుగుతోందని, ఈ పరిశీలనలో ఎవరి పనితీరు అయిన సరిగా లేదని గుర్తించినచో వారిపైన కఠిన చర్యలు శాఖా పరంగా తీసుకొనడం జరుగుతుందన్నారు. కావున గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వే అధికారులు వారికి వచ్చిన అర్జీలను క్షేత్ర పరిశీలన చేసి సంబంధిత వారికి నోటీసులు జారీచేసి నిర్ణీత సమయములో వాటిపైన సరియైన చర్యలు తీసుకోవాలన్నారు.భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. అలాగే భూసేకరణ పనుల మీద సమీక్షలో భాగంగా ముఖ్యంగా 544 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు వారి డివిజన్లో ఉన్న పెండింగ్ పనుల మీద రోజువారి సమీక్ష జరిపి పురోగతి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, తహసీల్దార్ లు, భారత జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్ కుమార్, కలెక్టరేట్ భూ విభాగపు సూపరింటెండెంట్ రియజుద్దీన్, మండల సర్వేయర్లు, రీ సర్వే ఉప తహసీల్దార్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పాటమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

### యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాస్ హేమలత దంపతులు



**దెందులూరు. ఏప్రిల్ 1 నవభూమి :**ప్రసిద్ధి చెందిన సంతాన లక్ష్మిగా పేరుపొందిన పెరుగు గూడెం గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు గ్రామ దేవత శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పెరుగుగూడెం. చల్ల చింతలపూడి తిమ్మనగూడెం గ్రామాల మధ్య వెలసిన గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరుగుతున్నాయి. చల్ల చింతలపూడి గ్రామ లో వేంచేసియున్న శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్. పెరుగుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు శ్రీమతి హేమలత దంపతులు . ఈ ఉత్సవాలను పెద్ద స్థాయిలో సంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మూడవ తేదీన శ్రీ పాటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం ఆవరణలో నిప్పుల గుండం ఏర్పాటు చేసి అగ్నిగుండం నిర్వహించడం జరుగుతుందని నాలుగో తేదీన వేలాది మంది భక్తులకు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆల ఆవరణలో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు శ్రీమతి హేమలత దంపతులు తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ దంపతులు యలమర్తి హేమ శ్రీనివాస్ తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై పి నిరంజన్ రెడ్డి వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 1 (నవభూమి) :**పెద్దకడబురు మండలం కంబాలదిన్నె గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలపై విద్యార్థులు మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాలు ప్రజలు అలాగే పిల్లల పట్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు పెద్దలకు బెట్టింగ్ యాప్ లకు అలాగే మత్తు పదార్థాలకు అవగాహన కలిగి వాటికి ఉండాలని గ్రామస్తులకు ఎస్సై నిరంజన్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే క్రికెట్ బెట్టింగ్ వలన జరిగే నష్టాల గురించి అక్కడున్న గ్రామ ప్రజలకు తెలియజేశారు అంతేకాకుండా గ్రామాలలో మద్యం తాగి అల్లర్లకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ నిరంజన్ రెడ్డి గ్రామస్తులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చుక్కనీరు లేక పడమటి రొంపి దొడ్ల గ్రామ ప్రజల ఇక్కట్లు

### తొమ్మిది రోజులుగా త్రాగునీరు లేక అవస్థలు పడుతున్న రొంపిదొడ్ల గ్రామ ప్రజలు

**సీతారామపురం, ఏప్రిల్ 01.నవభూమి :** సీతారామపురం మండలంలోని పడమటి రొంపి దొడ్ల గ్రామంలో రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు గురికావడంతో తొమ్మిది రోజులుగానీటి వసతి లేక రొంపిదొడ్ల గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోలేదని, త్రాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని బిందెలతో గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోడె రమణయ్య మాట్లాడుతూ రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు గురి కావడంతో తాగునీటి సమస్య తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరకు మండుటెండలో కిలోమీటర్ దూరం వెళ్లి తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన అధిక వయసు పైబడిన వారు బయటకు వెళ్లి నీరు తెచ్చుకోలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. మూగ జీవాలు సైతం నీటి కొరకు అవస్థలు పడుతున్నాయని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వలన తొమ్మిది రోజులుగా నీటి వసతి లేక రొంపిదడ్ల గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నీటి వసతి ఏర్పాటు చేయాలని కోరారు.



## పల్లమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే శ్రీధర్

**పెనగలూరు-(నవభూమి)** మండలంలోని నర్సింగరాజపురం పంచాయతీ పల్లంపాడు గ్రామంలో సోమవారం జరిగిన పల్లమ్మ తల్లి సేవలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి పాల్గొ న్నారు. అమ్మవానిఇ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలిసారిగా పల్లంపాడుకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీధర్, ము క్కా వరలక్ష్మీలకు పల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు, ఎనఆర్‌పురం గ్రామ పెద్దలు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజ లు ఆయురారోగ్య, సుఖసంతోషాలు, పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, జనసే న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నా గేంద్ర, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులరెడ్డి, బీఎల్ నరసింహారెడ్డి, జేసీ మండల ప్రధాన కార్యదర్శి గొబ్బూరు హరిక్రిష్ణరాయల్, మండల నాయకులు కొప్పోలు విజయభాస్కర్‌రెడ్డి, వి.పాలిరెడ్డి, ఎల్.రెడ్డయ్యరెడ్డి పాల్గొన్నారు.నేడు అనంతంపల్లెకు ఎమ్మెల్యే రాక మండలంలోని అనంతంపల్లె గ్రామంలో మంగళవారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పర్యటించనున్నారని ఎంపీడీవో ఎస్.విజయరావు తెలిపారు. పశువుల షెడ్ ప్రా రంభోత్సవం, సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ,పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనను గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## పర్చూరు నియోజకవర్గంలో
# సమస్యలపై సీఎం చంద్రబాబుకు వినతి

◆ పర్చూరు నియోజకవర్గంలో పై సీఎం వరాల జల్లు ◆ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు












**చిన్నగంజాం, ఏప్రిల్ 1 (నవభూమి)** చిన్నగంజాంలో పురాతమైన భావనారాయణ స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందినది. ప్రస్తుతం ఈ దేవాలయం శిథిలావస్థలో ఉంది. కావున భక్తుల అభ్యర్థన మేరకు ఈ గుడిని అభివృద్ధి చెయ్యాలి. మోటుపల్లిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది భక్తుల కోరిక మేరకు ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. పెద్దగంజం పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామాలు సముద్ర తీర ప్రాంతంలో ఉన్నాయి. ఈ ప్రాంతం అభివృద్ధిలో తీవ్ర వెనుకబాటు గురైంది.9 అనుబంధ గ్రామాలలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి సుమారు 17.55 కిలోమీటర్లు 12.11 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. 4 ఆర్ అండ్ బి: దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని పెద్దగంజం చిన్నగంజాం మధ్య మీ ఆశీస్సులతో ఇక్కడ ప్రజల చిరకాల స్వప్నం 83 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ వారధి నిర్మాణం చేపట్టాం. ఈ బ్రిడ్జ్ రెండు వైపులా పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం కి వయా రొంపేరు వాగు మీదుగా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు కోటి రూపాయలు వేయడంతో బిటీ రోడ్డు నిర్మాణం,అలాగే ఎన్టీఆర్ వారధి నుంచి (చీరాల-ఒంగోలు హైవే) హైవే వరకు మూడు కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. చిన్నగంజాం మండల పరిధిలో ఐదు పంచాయతీలలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. గోనసపూడి, చిన్నగంజాం, చింతగుంపలి, నీలాయపాలెం, మోటుపల్లి గ్రామాలలో ప్రధాన సమస్యలైన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. మోటుపల్లి పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం పర్యాటకంగా తీర్చిదిద్దవచ్చు. తీర ప్రాంత అభివృద్ధిలో భాగంగా చీరాల లిమిట్స్ లో ఉన్న సముద్ర తీర ప్రాంతం నుంచి కాటంవారి పాలెం గ్రామము వరకు రహదారి నిర్మాణం చేపడితే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. గుంటూరు నుంచి నాగులుప్పలపాడు (వయా పెదనందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా) ఓల్డ్ మద్రాస్ రోడ్డును నేషనల్ హైవే గా మార్చాలని కోరుతున్నాను.మోటుపల్లి కుంట వరకు నేషనల్ హైవే ని ర్మించాలని కోరుతున్నాను. (వయా పెదగంజం, మోటుపల్లి, కోస్ట్ ఏరియా మీదుగా కుంట వరకు).బాపట్ల నుంచి కొమ్మలపాడు వరకు నూతన హైవే వయా చెరుకూరు, పర్చూరు,యద్దనపూడి , మార్టూరు, బల్లికురవ మీదుగా నూతన హైవే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నూతనంగా 04 ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయాలి. నాగులపాలెం, పూసపాడు, పోతినేనివారిపాలెం, భీమవరం గ్రామాలలో లిఫ్టులను నూతనంగా ఏర్పాటు చేయాలి. లిఫ్టుల పునరుద్ధరణ: వ్యవసాయ ఆధారిత నియోజకవర్గమైన పర్చూరులో తీవ్ర వర్షాభావ పరిస్థితులు కారణంగా నీటి కొరత కారణంగా పంటలు సరిగా పండక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 32 ప్రభుత్వ ఎత్తిపోత పథకాలు నిర్విరామంగా రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయి. వైసీపీ ప్రభుత్వంలో నిరాదరణ గురయ్యాయి. 32 ప్రభుత్వ పథకాలను 11 ప్రైవేటు పథకాలను ఆధునికరించాలని కోరుతున్నాం.నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న నాగార్జునసాగర్ కాలువలు అధికరణ, మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. నియోజకవర్గంలోని మైనారిటీలకు నూతన షాది ఖానాలు, ఈద్గాలు, కమ్యూనిటీ హాల్స్, బరియల్ గ్రౌండ్స్ , ఆధునికరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.నియోజకవర్గంలో %ాజ, ౫ు, దీజ% లకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. బీసీలకు లకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ఎస్సీ ఎస్టీ కులాలకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. %ాజ% లకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా రూ 9.10 కోట్లతో నేషనల్ హైవే నుంచి వలపర్ల ప్రపోజల్ ఇండస్ట్రియల్ పార్కు వరకు డబల్ రోడ్డు మరియు సెంట్రలైజింగ్ లైటింగ్ ఏర్పాటు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఎన్ హెచ్ 5 నుంచి %ుూ××జ% పార్క్ నాగరాజుపల్లి వరకు రోడ్డు, మార్టూరు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. దీనికి తగ్గట్లు మరింత అభివృద్ధి జరిగే విధంగా ద్వారా నాగరాజు పల్లి కీ వయా ఇసుక దర్శి రోడ్డులో నుంచి కాలువ క్రాస్ చేసి లోపల నుంచి రోడ్ వేయవలసిన ఆవశ్యకత ఉంది. ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో నీటి ఇబ్బంది లేకుండా, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయవలసిన అవసరం . ఇంకొల్లు మార్టూరు పర్చూరు పట్టణాలలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఆటోనగర్ ఆవశ్యకత ఉంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన యువత చిన్నచిన్న వృత్తులపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు. కావున ఈ మూడు ప్రాంతాలలో ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నియోజవర్గంలో పెండింగ్లో ఉన్న అన్నీ %ు×ఖ% రోడ్లను మంజూరు చేసి నూతనవి చేపట్టాలని కోరుతున్నాను. కృష్ణా వెస్ట్రన్ డెల్టా కొమ్మూరు కాలువ భూసేకరణ సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ 5.25 కోట్ల నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. వ్యవసాయ ఆధారితమైన పర్చూరు నియోజకవర్గంలో మూడు వ్యవసాయం మార్కెట్ల ఆవశ్యకత ఉంది. పర్చూరు కారంచేడు, మార్టూరు యద్దనపూడి, ఇంకొల్లు చిన్నగంజాం, మండలాలకు మూడు వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు గోడౌన్స్ అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఇంకొల్లు లో డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తుంది. చుట్టుపక్కల 100 గ్రామలకు ఇంకొల్లు మెయిన్ సెంటర్ గా ఉంది. కొద్దిపాటి వర్షాలకు డ్రైన్లు పొంగిపొర్లి రోడ్లన్నీ జలమవుతున్నాయి మురుగునీరంతా ఇండ్లలోకి చేరుతుంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి 14 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. అరాచక వైసిపి పాలనలో పేదలు సరైన వైద్యం అందక , కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయారు. కానీ మన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజకీయాలకతీతంగా వైద్యం నుంచి ప్రాణదాతగా నిలిచారు. గత ప్రభుత్వంలో నిలిచిన 25 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించి న్యాయం చేయాలని కోరుతున్నాను. పర్చూరు నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు మంజూరు చేసి భూసేకరణ వేగవంతం చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరుతున్నాను. కృష్ణ వెస్ట్రన్ డెల్టా పరిధిలోని పరిధిలోని వరద కాలువల అభివృద్ధి పనులు పెండింగ్ నిధులు విడుదల చేయించాలని కోరుతున్నాను. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖలో ఉన్న పెండింగ్లో ఉన్న బీటీ రోడ్ల మరమ్మత్తులు, నూతన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. నియోజకవర్గంలో అంగన్వాడి భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 188 కొత్త బిల్డింగులు నిర్మాణం అసంపూర్తిగా ఉన్న 36 భవనాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పర్చూరు మరియు మార్టూరు పట్టణాలలో ఉన్న లు 100 పడకల ఆస్పత్రులుగా కి అప్ గ్రేడేషన్ చేయాలి.నియోజకవర్గంలో 06 ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు ఏర్పాటుచేయవలసిన ఆవశ్యకత ఉంది. వలపర్ల, కడవకుదురు , కొనికి, రాజుబంగారు పాలెం, బొల్లాపల్లి, కోళలపూడి. ప్రపోజల్ ఇండస్ట్రియల్ పార్క్ లో భాగంగా వలపర్లకు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ను శాంక్షన్ చేయవలసిన అవసరం ఉంది. నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యల పరిష్కారం నూతన పనులను ఆమోదించాలని కోరుతున్నాను. చిన్నగంజాం, సోపిరాలలో రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బ్రిడ్జ్ లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపడితే సమస్య పరిష్కారం లభిస్తుంది. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఇనాం భూముల సమస్యను మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టం. పర్చూరు మండలంలో ఎదుబాదు, చెన్నుబొట్లపాలెంఅలాగే మార్టూరు మండలంలో లక్కవరం, జంగమహేశ్వరపురం లకు ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి మీ చేతుల మీద పట్టాలు అందించాలని కోరుతున్నాను.నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాలలో అంబేద్కర్ భవనాలను నిర్మించాలని కోరుతున్నాను . గ్రామాలలో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్ల మరమత్తులకు నిధులు మంజూరు చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరుతున్నాను. మార్టూరు మండలం వలపర్ల గ్రామం. . శ్రీ వీరంజనేయులు హ్యాండ్ లుమ్ %ం% టెక్స్ టైల్. (గుంటి వెంకటేశ్వర్లు గారి లెటర్) పర్చూరు నియోజకవర్గంలో నూతన డిఎస్పీ కార్యాలయం, పోలీస్ సర్కిల్స్ ను కేంద్రీకరణ చేసి అన్ని పోలీస్ స్టేషన్లకు సొంత భవనాలు మరియు వాహనాలు ఏర్పాటుకు , మార్టూరులో పోలీస్ క్వార్టర్స్ ఆధునికరణ చేయాలని కోరుతున్నాను. మార్టూరులో పోలీస్ క్వార్టర్స్ ఆధునికరణ చేయాలని కోరుతున్నాను. ఇంకొల్లు తిరుగ్నుత్షా బస్ డిపో నిర్మాణానికి 30 ఏళ్ల క్రితమే ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించి శంకుస్థాపన చేశారు. ఏళ్ళు గడుస్తున్న ఎలాంటి పురోగతి లేదు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఇంకొల్లులో డిపో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.15 నూతన రెవిన్యూ డివిజన్ గా పర్చూరు లేదా మార్టూరులో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు, యద్దనపూడి మండల కేంద్రాలలో క్రీడాభివృద్ధికి మినీ స్టేడియాలు మంజూరు చేయాలని కోరుతున్నాను నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నగంజాంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇంకొల్లు, పర్చూరు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కోరుతున్నాను.ఏదైనా ప్రమాదం జరిగితే ఇతర నియోజకవర్గాల నుంచి ఫైర్ ఇంజన్ రావాల్సిన పరిస్థితినెలకొంది. పర్చూరు, ఇంకొల్లులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. పర్చూరు మండలంలో ఉప్పుటూరులో హెూమియోపతి హాస్పటల్ భవననిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.నియోజకవర్గంలో ఆక్వా కల్చర్ సాగు అత్యధికంగా ఉందని ఆస్ట్రేలియా ఇండియాకు మధ్య ఆక్వా జోన్ ఏర్పాటు చేసి వాణిజ్యం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ఆస్ట్రేలియా ఇండియా మరియు న్యూజిలాండ్ లలో ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలకు చర్యలు తీసుకొని వాణిజ్య అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను. బ్లాక్ బెర్రీ టొబాకోను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము . బ్రిటిష్ కాలంలో బకింగ్ హామ్ కెనాల్ ద్వారా రవాణా వ్యవస్థను కొనసాగించారు. ఇక్కడి నుంచి ఇంగ్లాండుకు సుగంధ ద్రవ్యాలు, గుర్రాల వాణిజ్య ఎగుమతులు చేశారు.ఈ కెనాల్ అభివృద్ధి చేస్తే సులభ రవాణా, అత్యధిక శాతం ఖర్చులు తగ్గుతాయి. 2024 మే నెలలో ఓటు హక్కు వినియోగించుకుని తిరిగి హైదరాబాద్ వెళుతున్న సమయంలో బస్సు షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు దగ్ధమైంది.చిన్నగంజాం మండలానికి చెందిన 4 మృతి చెందారు. మృతులకు క్షతగాత్రులకు సంబంధించి పెండింగ్ ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్నన అధిక్షారులు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, డ్వాక్రా సంఘాలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా
# అన్నిశాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టండి



**నెల్లూరు,ఏప్రిల్ 1,(నవభూమి):** :వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదే శించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎండతీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు,వడగాల్పులపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం ఇస్తూ.. గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు.అన్ని ఆసుపత్రుల్లో, 108 వాహనాల్లో ఐస్‌ప్యాక్స్,ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు,ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని డ్వామా అధికారులకు సూచించారు.ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలు,బస్సుల్లో వాటర్ క్యాన్లు ఏర్పాటుచేయాలని ఆర్ఎంకు సూచించారు.గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాల ద్వారా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చేతిపంపులు సక్రమంగా పనిచేసేలా చూడాలని,ఎక్కడ్కైనా పనిచేయకుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు.వ్యవసాయ పనులకు వెళుతున్న కూలీలకు గ్రామవ్యవసాయ సహాయకుల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు.కరెంటు కోతలు,షార్ట్‌సర్క్యూట్ లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మేతకు వెళుతున్న పశువులకు తాగునీటి దప్పిక తీర్చేందుకు నీటివసతి అందుబాటులో వున్న ప్రదేశాలను ఎంపిక చేసిన నీటితొట్టెలు ఏర్పాటుచేయాలని పశుసంవర్ధకశాఖ జేడీకి సూచించారు.వేసవి ఉష్ణోగ్రతలు, వడగాల్పుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పత్రికలు,ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సమాచారశాఖ డిడిని ఆదేశించారు.అన్నిశాఖల అధికారులు కూడా ఆయా శాఖల పరిధిలో కనీసం పది చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఫొటోగ్రఫీలు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు.అనంతరం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన బ్యానర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత,పశుసంవర్ధకశాఖ జేడీలు సత్యవాణి, రమేష్‌నాయక్,ఆర్‌టిసి ఆర్ఎం మురళీబాబు, విద్యుత్‌శాఖ ఈఈ ఎం శ్రీధర్,డ్వామా ఎపివో కనకదుర్గాభవానిడిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్‌వల్లి,ఐడిఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ





**బాపట్ల - నవభూమి :** బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు 33వ వార్డు లో సచివాలయ అధికారులతో కలసి ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణి చేసిన 33వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ ఐనంపూడి షాలేం రాజు, తెలుగు దేశం పార్టీ నాయకురాలు కూచిపూడి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ



**బాపట్ల - నవభూమి :** శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు 34వ వార్డులో సచివాలయ సిబ్బంది తో కలసి ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ, వార్డు ప్రెసిడెంట్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మంత్రి రవికుమార్



**దైవాలరావూరు, ఏప్రిల్ 1 (నవభూమి)** దైవాలరావూరు గ్రామంలో మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. గ్రామానికి చెందిన ముమ్మను సాంబశివరావు ఇటీవల గుండె సమస్యతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, సీనియర్ నాయకులు చెన్నుపాటి హరిబాబు, నాదెండ్ల కోటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ఈతేరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**బాపట్ల - నవభూమి :**బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణిలు చేసిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నాగభూషణకుమారి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**బాపట్ల - నవభూమి:** ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టణంలోని 32 వ వార్డులో సచివాలయం సిబ్బందితో కలిసి ఆదే వంశీ పెన్షన్లను పంపిణీ చేశారు. వారి వెంట సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని 11వ వార్డు,14వ వార్డు,16వ వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని స్వయంగా ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి ఓటమి నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల గోవర్ధన్ రెడ్డి,జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి, కారుమూరి అంజనేష్,బీమా కోటేశ్వరరావు,పసుపులేటి శివ,కొటికలపూడి నాగేశ్వరరావు,సుబ్బారావు,తిరుమలశెట్టి సాంబశివరావు,ఫరీద్ మస్తాన్,శీలం శ్రీనివాసరావు,భీమా లీలా కృష్ణ ,జిట్టా ప్రమీలా రాణి,జిట్టా శ్రీనివాసరావు,ప్రసాద్ తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వాల జోక్యం తగదు



**వెలిగోడు-(నవభూమి):** ముస్లిం మైనార్టీకి చెందిన వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వాల జోక్యం తగదని ముస్లిం మత పెద్దలు అన్నారు. సోమవారం వెలుగోడులోని ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కుడి చేతికి ముస్లింలు నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్లకార్డులు చేతపట్టి మౌనంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుద్వార వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వక్ఫ్ భూములు ప్రభుత్వం ఇచ్చినది కాదని, తాము ఆక్రమించి నవి కావని తరతరాలుగా వస్తున్న వారసత్వ భూములని తెలిపారు.వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం పాములపాడులోని కేజీ రోడ్డుపై ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. మత గురువులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉండాలని, ముఖ్యమంత్రి ఈ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ముస్లింల పట్ల వివక్ష తగదని నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక మజీదు నుంచి బస్టాండు కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. మత గురువులు సుబాన్, హారీఫ్, మండల మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మౌలా హుసేన్, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ముస్లింలు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ముస్లిం పెద్దలు ఖాజా, వహీద్, బషీర్, ఇస్మాయిల్, మొల్ల బాషా, మహ్మద్ హనీఫ్, పెద్ద హుసేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుస్తోందన్నారు.

## కాకానిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు

### అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్ 1,(నవభూమి)::**మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అని.. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని.. అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరు కూడా భయపడే ప్రసక్తే లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులతో బెదిరిస్తున్న అధికార పార్టీ తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై తప్పుడు అక్రమ కేసు నమోదు చేశారని ధ్వజమెత్తారు.ఉగాది పండుగ కోసం కాకాని గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ కి వెళ్లారని,కాకాని ఇంటికి పోలీసులు నోటీసులు అంటించి.. వెంటనే విచారణకు రమ్మనడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. కాకాని పారిపోయాడని ప్రచారం చేసుకుంటున్నా కూటమి నాయకులకు నోరు మూయించడానికి కాకాని గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలను అన్ని మధ్యమాలకు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ విషయం తెలియడంతో పోలీసులు హైదరాబాద్ కు వెళ్లి 24 గంటల్లో విచారణకు హాజరు కావాలని కాకానికి నోటీసులు ఇచ్చి వచ్చారని తెలిపారు.ఇలా అక్రమ కేసులు బనాయించి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను అడ్డుకోవడానికి చూడటం అవివేకమే అవుతుందన్నారు. బుధవారం సాయంత్రానికి లేదా గురువారం ఉదయం కల్లా నెల్లూరులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మాడుగుల ఏప్రిల్ 1 నవభూమి :**మాడుగుల : మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి మంగళవారం ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేశారు. మండలం లోని ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించారు.వాడపాడు గ్రామం లో గోకులం షెడ్డు ప్రారంభించారు. ఎమ్.కృష్ణాపురం లో సీసీ రోడ్డు , కింతలి గ్రామంలో పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు.అలాగే సత్యవరం గ్రామం లో సీసీ రోడ్డు , వాటర్ ట్యాంక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి రామ్మూర్తి జనసేన పార్టీలో చేరిక



**బాపట్ల-నవభూమి:**పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,న్యాయవాది బండి రామ్మూర్తి జనసేన పార్టీలో చేరారు.ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు జనసేనపార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బండి రామ్మూర్తి గతంలో బాపట్ల పట్టణంలో చాలా సామాజిక కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సేవలు అందించారన్నారు.ఆయన యొక్క చేరిక జనసేన పార్టీకి ఒక గొప్ప బలంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి,విన్నకోట సురేష్,కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ,బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్,దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్,పెద్ది నాగు,ఏరు బుల్లియ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలసిన జిల్లా ఎస్పీ తుషార్



**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసేందుకు మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్త గొల్లపాలెం గ్రామంకు విచ్చేయగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాన్ని అందజేశారు.

## ఉగాది పండుగకు స్వంత గ్రామానికి
# రావడం ఎంతో ఆనందంగా ఉంది

- ◆ ఎల్లమ్మ జాతరకు హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె, కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు





**అనంతపురం ఏప్రిల్ 01 నవభూమి :**ఉగాది పండుగ సందర్భంగా జరిగే ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి సొంత గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఉగాది పండుగ పురస్కరించుకొని మంగళవారం ఓరువాయి పంచాయతీలో జరిగిన ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి పల్లె కుటుంబ సభ్యులు స్వంత గ్రామం పల్లెవాండ్ల పల్లి కి విచ్చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత గ్రామంలో తన సోదరుల కుటుంబ సభ్యులు, బందువులు,పలువురి గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి అప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి ఓరువాయి పంచాయతీలో ఆటపట్టు కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి హాజరయ్యారు ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అక్కడ ఏర్పాటుచేసిన ఎద్దుల బండ్ల పోటీలను వారు తిలకరించారు. ఈ వేడుకలకు విచ్చేసిన పంచాయతీ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ పండుగకు సొంత గ్రామానికి విచ్చేయడం అనవాయితీగా సాగుతోందని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఈ జాతరకు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ సొంత గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. జీవితంలో ఏమి ఇచ్చినా స్వంత గ్రామం రుణం తీర్చుకోలేనిది అన్నారు. మా మామయ్య పల్లె రఘునాథ్ రెడ్డి గారి స్వంత గ్రామంలో జరిగే ఈ జాతరకు రావడం ఎంతో ఆనందంగా,అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.మా నాన్న పల్లె రఘునాథ్ రెడ్డి ఇక్కడ జన్మించడం పూర్వ జన్మ సుకృతం అనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మా నాన్న ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగిగారు అంటే పల్లె రఘునాథ్ రెడ్డి పట్టుదల ,కృషితో పాటు ఆయన తల్లిదండ్రులు, అయన సోదరుల సహకారంతో పాటు ,గ్రామస్తుల ప్రోత్సాహం ఎనలేనిది జీవితంలో మరువలేమైదందన్నారు. మనిషి జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ సొంత ఊరు ను ఎప్పటికీ మరచిపోలేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథ్ రెడ్డి సోదరులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విశ్రాంత ఆచార్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి , పల్లె రామకృష్ణారెడ్డి ,రామలింగారెడ్డి అమర్, పల్లె మధు, గోవింద్ రెడ్డి కుటుంబ సభ్యులు, వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీదేవి వెంకటరమణ, ఒరువాయి పంచాయతీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో జిల్లాలో త్రాగునీటి సమస్య రాకుండా
# చేతి పంపులు, పవర్ బోర్లు అందుబాటులో తేవాలి

- ◆ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 2025-26 కేటాయించిన లక్ష్యాలను సాధించాలి
- ◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 01 : నవభూమి :**జిల్లాలోవేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా చేతి పంపులు, పవర్ బోర్లు అందుబాటులో ఉండేలా చూడాలని దానికి అందుకనుగుణంగా అధికారులు కష్టపడి పనిచేయాలని ఆర్డబ్ల్యుసి ఇంజనీర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్.ఆదేశించారు.మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, ఎన్ఆర్ఈజీఎస్ తదితర అంశాలపై డిపిఓ, డ్వామా పిడి, జిల్లా పరిషత్ సిఈవో, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమిషనర్ లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఏపీడీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం మొదలైందని అనంతపురం జిల్లా నందు తాగునీటి సమస్యనుఅధికమించేందుకు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసి సమస్యను అధిగమించేందుకు కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనిలో అందరూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు దీనిని పర్యవేక్షించాలని, అలాగే ఇంజనీరింగ్ ఏ ఈ లతో ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు గ్రామంలో, పంచాయతీ,మండలలా పరిధిలో మీరు పరిశీలించిన, గమనించిన సమస్యలను ఏ విధంగాఅధిగమించాలో ప్రణాళికలుతయారుచేసుకొని వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని అన్నారు. పట్టణగ్రామీణప్రాంతాల్లోని పనిచేయుచున్న బోర్లు, పనిచేయని బోర్లు, పూర్తిగా పనికిరాని బోర్లు వాటి వివరాలను తెలియజేయాలని అన్నారు.పట్టణ ప్రాంతంలోని హ్యాండ్ బోర్స్, పవర్ బోర్లు అన్ని రిపేర్ కి చేసి తాగునీటికి ప్రజలకు అందుబాటులోఉండేలా చూడాలన్నారు. అనంతపురం నందు 38 చేతిపంపులు, 44 పవర్బోర్లు పనిచేయడం లేదని నివేదికలోతెలిపారని, వీటిని మున్సిపల్ కమిషనర్ పరిశీలించి వీటిలో రిపేరుకు అనువుగాఉన్నటువంటివి వెంటనే బాగు చేయాలని,వీటిలో పూర్తి పనికిరానివి ఎన్ని ఉన్నాయో గుర్తించాలని తెలిపారు. బోర్లకుసంబంధించి నివేదికలను మున్సిపల్ కమిషనర్లు స్వయంగా పరిశీలించి వేదికలను తయారుచేసి ఈ ఈ పబ్లిక్ హెల్త్ కి అందజేయాలని వారు జిల్లా వారీగా నివేదికలు తనకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రదేశాలలో, ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా ప్రజలకు అందజేసే విధంగా చూడాలని ఎక్కడ త్రాగునీటికి కొడత లేకుండా చూడాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము విజయ వంతంగా అమలుచేయటం ద్వా రా మరియు కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థర మైన ఆస్తులు ఏర్పాటుకు ఒక వరం లాంటిదని ఈ పథకాన్ని 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు లక్ష్యాలను చేరుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యతలు రాబోవు మూడు మాసాలకు ప్రణాళికను సిద్ధం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 375 కోట్ల రూపాయల వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యాలనునిర్దేశించుకున్నామని, ఎస్సీ ఎస్టీ బీసీ మరియు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా లక్ష్యాలను పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణం, చెరువుల పునరుద్ధరీకరణ పనులు, ఫారం పాండ్లు నిర్మాణం, ఫీడర్ ఛానల్ పనులు రూ. 307 /- సగటు వేతనం పొందే విధంగా గ్రూప్ మార్కింగ్ ఇచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడంజరుగుతున్నదని, రాబోయే మూడు మాసాలలో పంచ ప్రాధాన్యత పనులను పూర్తి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. 2025-26 నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తిచేయాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ నందు పిజిఆర్ఎస్, వాటర్ క్వాలిటీ రిపోర్ట్స్, బయోమెట్రిక్ హాజరు, జియో టాకింగ్, ఏపీ సేవ లు, ఓడిఎఫ్ తదితర అంశాలపై అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ , పి జి ఆర్ ఎస్,తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా సీఎం పర్యటన బందోబస్తు విధులు







**బాపట్ల - నవభూమి :** ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను,సిబ్బందిని గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాటి,బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడిలు అభినందించారు.మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్తగొల్లపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి పర్యాటన నిమిత్త సౌత్ కోస్టల్ జోన్ ఐజి,జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సీసీ కెమెరాల ఆధారంగా పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పోలీస్ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నారు.ముందు నుంచే జిల్లా ఎస్పీ అద్భుతమైన ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసి,నూతన సాంకేతిక విధానాన్ని వినియోగించుకొని హెలిపాడ్ నుండి ప్రజా వేదిక వరకు ప్రతి ఒక్క ప్రదేశం కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మొత్తం బందోబస్తు విదానాన్ని పరిశీలిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధంగా తీసుకున్న చర్యలను ఐజి అభినందించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించడం వలన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని,హెలిప్యాడ్, సభావేదిక,గ్యాలరీలలో,పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ డైవర్షన్ చేసే ప్రదేశాలలో,చెకింగ్ పాయింట్‌లలో,ఇతర సెక్టార్‌లలో నియమించిన పోలీస్ అధికారులు,సిబ్బంది వారి విధులు అంకిత భావంతో నిర్వహించడం వలనే ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, బందోబస్తు విధులను సమర్ధవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను బాపట్ల ఎస్పీ అభినందించారు.

## ఘనంగా తాండ్రకి స్వాగతం





**బాపట్ల-నవభూమి :** రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడి, 31 మార్చి 2025 న ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్ లో ప్రమాణ స్వీకార మహోత్సవం ముగించుకొని వస్తున్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కు బాపట్ల లో మాజీ సైనికులు ఘన స్వాగతం పలికారు. తన సొంత గ్రామమైన నల్లమోతు వారి పాలెం లో మహిళలు అభిమానులు హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో షుమారు ఆరు కిలోమీటర్ల మేర వూరేగింపుతో తాండ్ర సాంబశివరావు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదలతో ఆద్యంతం ఆహ్లాదకరంగా శాంతియుతంగా క్రమ శిక్షణ తో మాజీ సైనికులు మరియు తాండ్ర అభిమానులు ర్యాలీ నిర్వహించి బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయానికి చేరుకోగానే ర్యాలిని ముగించారు. బాపట్ల మాజీ సైనికులు మరియు తాండ్ర అభిమానులు నిర్వహించిన విజయ యాత్ర ర్యాలికి సహకరించిన పోలీసు వారికి అభిమానులకు, ప్రత్యేకంగా మాజీ సైనికులకు ధన్యవాదాలు తెలియ జేసిన ఆంధ్ర రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సెక్రటరీ షేక్ కరిముల్లా, జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, షేక్ నిజాముద్దీన్ లు, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు సహా మాజీ సైనికులు తాండ్ర అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఆస్తి పంచమంటే దౌర్జన్యం చేస్తున్నారని పిర్యాదు

**ఆత్మకూరు-నవభూమి :**అత్త మామల ద్వారా తమకు రావాల్సిన ఆస్తిని పంచి ఇవ్వాలని అడిగితే తమపై దౌర్జన్యం చేస్తున్నారని న్యాయం చేయాలని బాధితురాలు అల్లంపాటి వెంకటేశ్వరీ ఏ ఎస్ పేట పోలీసులకు తెలిపింది . ఆ మేరకు పిర్యాదు చేసింది. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏఎస్పేట మండలంలోని పెద్ద అభిపురం గ్రామానికి చెందిన మురళి కృష్ణ తో వివాహం అయిందన్నారు. ఆ తర్వాత తాను తన భర్త వింజమూరు లో బాడుగ ఇళ్లలో ఉంటున్నామని తెలిపింది. అత్త మామ మరణం తర్వాత ఉన్న ఆస్తిని పంచ కుండా పెద్ద కుమారుడు ,4వ కుమారుడు ఆస్తి పంచమంటే పంచ కుండా ఇబ్బంది పెడుతున్నారని , దౌర్జన్యం చేస్తున్నారని వాపోయింది.విచారణ చేసి తమకు రావాల్సిన ఆస్తిని పంచి ఇవ్వాలని న్యాయం చేయాలని కోరారు.

## మట్టి రవాణాతో కూలిపో తున్న వంతెన గ్రామస్తుల ఆందోళన

**అమలాపురం ఏప్రిల్ 1.. (నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమజిల్లా ఊడిమూడి లంక గ్రామం నుండి నిర్వహిస్తున్న మట్టి రవాణా తో గంటి పెదపూడి వద్ద కాలువ పై వున్న వంతెన ధ్వంసం అవుతున్నట్టు ఆ గ్రామస్తులు మంగళవారం నిరసన చేపట్టారు. గ్రామ సర్పంచ్ దంగేటి అన్నవరం, కొందరు గ్రామస్తులతో కలిసి ఈ నిరసనకు దిగారు. మట్టి రవాణా చేపడుతున్న లారీలను వారు అడ్డుకున్నారు. తమ గ్రామంలో ఉన్న వంతెన మీద నుండి కాకుండా వేరొక చోట నుండి మట్టిని తరలించుకోవాలని డిమాండ్ చేశారు. లారీలతో మట్టిని వంతేన మీదుగా తరలించడం వలన వంతెన బలహీన పడడంతో పాటు, సురక్షిత త్రాగునీటి పైప్ లైన్లు కూడా ధ్వంసం అవుతున్నాయని వారు వాపోయారు. లారీలు వేగానికి వృద్ధులు చిన్నపిల్లలు భయాందోళన కు గురవుతున్నారని ఆరోపించారు ఆందోళన చేపడుతున్న వారితో ఎస్ఐ శివకృష్ణ చర్చలు జరిపి వంతెనకు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే తహసీల్దారు శ్రీ పల్లవితో మాట్లాడుకోవాలని సూచించడంతో వివాదం సద్దుమణిగింది. అదేవిధంగా ఊడిమూడి లంక నుండి కొన్ని,, అనుమతులు పేరిట సాగుతున్న మట్టి రవాణా అక్రమాల బాటలో నడుస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లారీలతో తరలిస్తున్న మట్టిని ఇటుక బట్టీలకు, ఇండ్ల స్థలాల మెరక చేసేందుకు తరలిస్తూ కొందరు వ్యక్తులు భారీ ఎత్తున సొమ్ములు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అక్రమంగా తరలి పోతున్న మట్టని నిలుపుచేయాలని వారు డిమాండ్ చేసారు.



